మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం
20 అక్టోబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తాం.

- జనసేన తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శ్రీ గడల శ్రీనివాసరావు.
- ఖమ్మంలో ఘనంగా జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం.

**ఖమ్మం అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేనను నిలబెడతామని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం వేడుక ఖమ్మం జిల్లా కేంద్రంలోని గట్టయ్య సెంటర్ ప్రాంతంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, సాంప్రదాయ పద్ధతిలో రిబ్బన్ కట్ చేసి కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో డాక్టర్ గడల శ్రీనివాసరావు చేతుల మీదుగా జనసేన జెండా ఆవిష్కరించారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం పనిచేయనుందని డాక్టర్ గడల శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కోటి అప్పారావ్, దుంపటి శ్రీనివాస్, రాము యాదవ్, మిర్యాల రామకృష్ణ, మిరియాల జగన్ మోహన్, బండారు రామకృష్ణ, యాసంనేని అజయ్ కృష్ణ, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, హసీనా, తాళ్లూరి డేవిడ్, ఆంగోతి శ్రీను, తుడుం ఉత్తం రాజ్ , సచ్చు స్రవంతి కన్నా, శివరాత్రి రమణ కుమార్, సాయి కుమార్, గంజి ఉదయ్, మామిడి ఉదయ్, నాగరాజు, రాజేంద్రప్రసాద్, బద్రి, బాలరాజు, తుమ్మలపూడి గంగాధర్, కొమ్ము అచ్యుత్, హనుమంతు మౌనిక, దేవేందర్, వెంకన్న, హనుమంతు సాయి కృష్ణ, మద్ది సాయికుమార్, కొమ్ము లక్ష్మి, భరత్, ఆనంద్, రాకేష్, వంశీ, పుల్లారావు, దుర్గాప్రసాద్, నరేష్, హరి, శ్రీకాంత్, నిర్మల, విజయలక్ష్మి ఫయాజ్, బాణాల శ్రీకాంత్, రచ్చ నాగరాజు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జనసేనలో చేరికలుఖమ్మంలో జనసేన పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. జనసేన నాయకులు గంగిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 20 మందికి పైగా కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్ళూరి మామగారు శ్రీ కోటి అప్పారావ్ జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి అహ్వానించారు. రాజేష్, శ్యామ్, మల్లయ్య, సందీప్, పుల్లారావు, సాయి, సుందర్, ఫరీద్, అరుణ్ కుమార్, ప్రసాద్, ఆనంద్, రవితేజ, బీమా, నరేష్, సందీప్, ప్రవీణ్, గణేష్, మోహన్, రంగా, ప్రభు దీవెన, ప్రమోద్ కుమార్, బాలు, మోహన్, వెంకట్, శంకర్, చంద్రశేఖర్, కిషన్ నాయక్, కృష్ణ చంద్ర, ఏడుకొండలు, సతీష్, లీలా, పద్మ వేణు, సాయి, శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.






# పేద విద్యార్థిని ఉన్నత చదువులకు 'మీకోసం మేమున్నాం టీం' ఆర్థిక సాయం

- మండల టాపర్ హర్షితకు మరోసారి అండగా నిలిచిన దాతలు

**చర్ల, అక్టోబర్19 మీ వార్త ప్రతినిధి**



ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో 'మీకోసం మేమున్నాం టీం' సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన కెంబసర్తి నర్సింహారావు, నాగమణి దంపతుల కుమార్తె హర్షితకు ఉన్నత చదువుల కోసం దాతలు మరోసారి ఆర్థిక సహాయం అందించారు. హర్షిత 2024--25 విద్యా సంవత్సరంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 1000 మార్కులకు 894 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అనంతరం బీఎస్సీ నర్సింగ్ కోర్సులో చేరిన ఆమెకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో 'మీకోసం మేమున్నాం టీం'ను ఆశ్రయించింది. దీంతో లయన్ నీలి ప్రకాష్ స్పందించి నాలుగేళ్ల గ్రాడ్యుయేషన్ ఫీజులో తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా 2025--26 విద్యా సంవత్సరానికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు. తాజాగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డాక్టర్ గూడూరి సుదర్శన్ రూ.10,000, ఆలెం రాజు వర్మ రూ.10,000, పరుచూరి అర్జున్ రూ.3,500 చొప్పున మొత్తం రూ.23,500 ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు ఎంఈఓ పరిటాల వెంకట రమణ చేతుల మీదుగా హర్షితకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంఈఓ పరిటాల వెంకట రమణ మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్న దాతలను అభినందించారు. ఇలాంటి ప్రజోపయోగ సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్, దొడ్డి సూరిబాబు, బీవీ ప్రతాప్, కవ్వాల రాము, రామ్మోహన్, విద్యార్థిని తల్లిదండ్రులు, గుద్దేటి బాలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘరానా మోసం.. రూ.81.50 లక్షలు వసూలు చేశారంటూ ఆరోపణలు.

- నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని నిలువునా ముంచేశారంటూ బాధిత కుటుంబం ఆవేదన.
- పెట్టుబడి పేరుతో భారీగా నగదు వసూలు చేశారని ఆరోపణలు.
- డబ్బులు తిరిగి ఇవ్వకుండా ముఖం చాటేశారని బాధితుల ఆవేదన.
- తమకు న్యాయం చేయాలంటూ అధికారులను వేడుకుంటున్న బాధితులు.

**సత్తుపల్లి అక్టోబర్ 19 మీ వార్త ఆర్‌సీ:**

నమ్మకమే పెట్టుబడిగా భావించిన ఓ కుటుంబానికి భారీ ఆర్థిక నష్టం ఎదురైందంటూ వెలుగులోకి వచ్చిన ఘటన సత్తుపల్లి పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పెట్టుబడి పేరుతో తమ నుంచి సుమారు రూ.81.50 లక్షలు వసూలు చేసి, తిరిగి చెల్లించకుండా మోసం చేశారంటూ ఓ బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. బాధితుల కథనం ప్రకారం.. తమకు నమ్మకం కలిగించి, పెట్టుబడి పేరుతో విడతలవారీగా పెద్ద మొత్తంలో నగదు తీసుకున్నారని ఆరోపించారు. ఇచ్చిన డబ్బులు తిరిగి వస్తాయనే ఆశతో ఎదురుచూస్తున్న తమకు నిరాశే మిగిలిందని వాపోయారు. డబ్బులు తిరిగి చెల్లించాలని కోరుతున్నప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు.



**నమ్మించి నట్టేట ముంచారు.. బాధితుల ఆవేదన.**

తాము ఎంతో నమ్మకంతో ఇచ్చిన డబ్బులు తిరిగి రాకపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మొత్తంలో నగదు తీసుకున్న వ్యక్తులు ప్రస్తుతం తమకు అందుబాటులో లేకుండా పోయారని ఆరోపించారు. మమ్మల్ని నమ్మించి లక్షల రూపాయలు తీసుకున్నారు. ఇప్పుడు డబ్బులు అడిగితే కనిపించడం లేదు. మేము ఎవరిని ఆశ్రయించాలి? మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయాలి" అంటూ బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

**రూ.81.50 లక్షల వ్యవహారంపై విచారణ జరపాలి!**

ఈ వ్యవహారాన్ని సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించి, తమ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరుకున్నారు.

# సద్దుల బతుకమ్మ ఆడుతున్న అతివ లకు అడవి తంగేడు మొక్క బహుకరణ.

- తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాన్ని పరిరక్షిద్దాం.
- అంతరించిపోతున్న అడవులు ఔషధ మొక్కలు అడవి తంగేడు.
- 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూ రి సుప్రియ కు తంగేడు మొక్క బహుకరణ.
- కే ఎన్ రాజశేఖర్.

**కొత్తగూడెం అక్టోబరు 19 మీ వార్త ఆర్ సి:**



సద్దుల బతుకమ్మ సంబరాల రోజున తంగేడు మొక్కలను ఆడబిడ్డలకు బహుమతిగా అందించిన మొక్కల కె. ఎన్ రాజశేఖర్ తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలు అడవి తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, తామర,అల్లి, మల్లె, టేకు, గుమ్మడి సీతమ్మ జడ, వివిధ రకాల తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి గౌరమ్మను పెట్టి బతుకమ్మ సంబరాలు చేసుకోవడం ఈ ప్రాంతం ఆనవాయితీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ 14 15 డివిజన్లోకూడ బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకోవడం జరిగినది, లో కార్యక్రమాన్ని సందర్శించిన 114 మన్ కి బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీతో ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ 14 15 డివిజన్లలో అడవి తంగేడు మొక్కలను తీసుకెళ్లి అతివల అందరికీ అందించడం జరిగినది. పల్లె ప్రాంతాలలో సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేయడం అడవుల నరికివేత వల్ల ప్రకృతి సహజంగా విస్తరించిన అడవి తంగేడును పూర్తిగా ధ్వంసం చేయడం వలన తంగేడుకు కరువు ఏర్పడినది, ఎన్నో ఔషధ గుణాలు ఉన్న అడవి తంగేడు కార్పొరేట్ వ్యవస్థలో కనుమరుగు కావడం దురదృష్టకరం, ఒకప్పుడు ఇంటి చుట్టూ కంచె, దడులు ఉంటే కంచలపై కట్ల తీగ పారి ఆ పూలను పేర్చేవారు, ఇప్పుడున్న తరాలకు ముందు తరాలకు చెందిన మహిళలు చక్కటి బతుకమ్మ పాటలు ఆలపిస్తూ చప్పట్లు కొట్టే లయబద్ధంగా ఆడేవారు ప్రస్తుతం ఉన్న, యువత,బ్యాచ్ డీజే చెప్పుల తోటి మారుమోగుతూ వాతావరణాన్ని సౌండ్ పొల్యూషన్ చేస్తున్నారు. ఒకప్పుడు సాయంత్రం నాలుగు గంటలకు బతుకమ్మలను పేర్చి ఆరు గంటలకల్లా వాగుల్లో చెరువుల్లో నిమజ్జనం చేసేవారు, ఇప్పుడు డీజే బ్యాచిలు వల్ల రాత్రి రెండు గంటలైనా ఆట మానడం లేదు,

తెలంగాణలో మహోన్నతమైన ఈ బతుకమ్మ పండగ రానున్న తరాలకు ఇప్పటి యువత ఏం సందేశాలిస్తుందో అర్థం కావడం లేదు ప్రతి మహిళ తన ఇంటిలో ఒక తంగేడు మొక్కను నాటి పాతతరం వాళ్ళ పాటలను నేర్చుకొని తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాన్ని సంరక్షించాల్సిందిగా ఈ సందర్భంగా మొక్కల రాజశేఖర్ అభివర్ణించారు.

# అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ మీ వార్త పత్రిక తరపున విజయదశమి శుభాకాంక్షలు.

- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి.

**అశ్వారావుపేట అక్టోబర్ 19 మీ వార్త:**



ఆర్సి వనమాల శ్రీనివాసరావు: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలతో పాటు అన్ని రంగాలకు చెందిన ప్రజలందరికీ మీ వార్త దినపత్రిక తరపున అశ్వారావుపేట నియోజకవర్గ న్యూస్ రిపోర్టర్ వనమాల శ్రీనివాసరావు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తూ, తమ తమ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, మానవతా విలువలు మరింత బలోపేతం కావాలని, ప్రజలందరి జీవితాల్లో విజయాలు, ఆనందాలు నిండాలని ఈ విజయదశమి సందర్భంగా మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రజలందరికీ మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# త్రాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

- నీటిని పొదుపుగా వాడుకోవాలి.
- ఈర్లపూడి చెరువును పరిశీలించిన మంత్రి.



**ఖమ్మం అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:** నీటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలం ఈర్లపూడి చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాగార్జున సాగర్ జలాల ఆధారంగా, మంచుకొండ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసి ఈర్లపూడి చెరువును నింపడం జరిగిందన తెలిపారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే సమీప కాలంలో వర్షాలు పడే సూచనలు తక్కువగా ఉన్నందున నీటిని ఎంతో జాగ్రత్తగా, పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెరువులోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ వాడుకోవాలని సూచించారు. రైతులు నీటి అవసరం చాలా తక్కువతో సాగయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి, మొక్కజొన్న లాంటి పంటలు సాగుచేయవద్దని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, నీరు, కరంట్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి అన్నారు. ప్రజలకు, పశు పక్ష్యాదులకు త్రాగునీరు ఎంతో ముఖ్యమని, నీటిని, కరంట్ ను పొదుపుగా వాడుకోవాలని మంత్రి తెలిపారు.ఈ పర్యటనలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు శెట్టి రంగారావు.

**ఖమ్మం అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా సోదరలకు సోదరీమణులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియచేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు ఈ విజయ దశమి అందరికి మరిన్ని విజయాలు చేకూర్చాలని, అమ్మవారి కటాక్షం ఉండాలని జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అందరికి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు.

## పోయి రావమ్మ బతుకమ్మా..

# వచ్చే ఏడాది మళ్లీ కలుద్దాం!

- గంగమ్మ ఒడికి బతుకమ్మలను సాగనంపిన తేగడ గ్రామస్తులు.
- పూల పండుగకు వీడ్కోలు.. వచ్చే ఏడాది కోసం ఎదురుచూపులు.

**చర్ల అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**





పోయి రావమ్మ బతుకమ్మా.. మళ్లీ వచ్చే ఏడాది కలుద్దాం బతుకమ్మా..” అంటూ మహిళలు, గ్రామస్తులు భావోద్వేగాల నడుమ బతుకమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో బతుకమ్మ సంబరాలు నిమజ్జనంతో ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు పూలతో బతుకమ్మలను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజించిన మహిళలు, చివరి రోజు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను సాగనంపారు. తేగడ గ్రామంలోని వాడవాడనా వీధి వీధినా మహిళలు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తలపై పెట్టుకొని, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. గ్రామంలోని వీధుల గుండా బతుకమ్మలతో ఊరేగింపుగా బయలుదేరి, తాలిపేరు నది వద్దకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి, బతుకమ్మలను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు “పోయి రావమ్మ బతుకమ్మా.. గంగమ్మ ఒడిలోకి చేరమ్మా.. వచ్చే సంవత్సరం మళ్లీ మా ఇంటికి రావమ్మా..” అంటూ పాటలు పాడుతూ ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. బతుకమ్మను సాగనంపే సమయంలో మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు. పూలతో కొలిచిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తూ, వచ్చే ఏడాది మరింత ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తేగడ గ్రామంలో ఐక్యతకు, ఆత్మీయతకు అద్దం పట్టింది. కులమతాలకు అతీతంగా మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పూల పండుగ ముగిసినా, బతుకమ్మ పాటల మధురిమలు, పండుగ జ్ఞాపకాలు గ్రామస్తుల మనసుల్లో నిలిచిపోయాయి.
వెళ్లిరా బతుకమ్మా.. మళ్లీ రావమ్మా.. వచ్చే ఏడాది మరింత వైభవంగా కలుద్దాం!” అంటూ తేగడ గ్రామస్తులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు.

## బర్లగూడెం మాలోత్ తండా లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.



**కామేపల్లి అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**



కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ పరిధిలోని మాలోత్ తండాలో ఎక్సలెంట్ యూత్ ఆధ్వర్యంలో సద్దుల బతుక మ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళలు, చిన్నారులు,గ్రామస్తులు, యువజనులు పెద్ద సంఖ్య లో పాల్గొని పూల బతుక మ్మలతో సందడి చేశారు. బతుకమ్మల చుట్టూ మహి ళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలి చాయి.అనంతరం 'వేళ్లి మళ్లీ రావమ్మా బతుకమ్మ' అంటూ బతుకమ్మలకు వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు.ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్,ఎక్సలెంట్ యూత్ సభ్యులు,ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మహిళలు, వి బి జీ రాం జీ ఫీల్డ్ అసిస్టెంట్ మాలోత్ రాజేష్ తదితరులు పాల్గొని ఈ వేడుకలను విజయవం తం చేశారు.

## ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలి.

- దసరా పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శు భాకాంక్షలు.



**అశ్వారావుపేట అక్టోబర్ 19 బి వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** విజయానికి ప్రతీకగా, చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందోత్సాహాలను నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామరస్యం మరింత బలోపేతం కావాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఆశలు, ఆశయాలు నింపుతూ, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పరిఢవిల్లేలా చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తేగడలో భక్తులకు గ్రామపంచాయతీ సేవలు..

# మజ్జిగ, పానకం, తాగునీటి పంపిణీ.

- బతుకమ్మ నిమజ్జనానికి వచ్చిన భక్తులకు సేవలు.. యువ నాయకులు నాయకత్వంలో సేవా కార్యక్రమం.

**చర్ల అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలో బతుకమ్మ నిమజ్జనాల సందర్భంగా తాలిపేరు నది వద్దకు విచ్చేసిన భక్తులకు తేగడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మజ్జిగ, పానకం, చల్లని తాగునీటిని పంపిణీ చేశారు. నిమజ్జనానికి వచ్చిన మహిళలు, భక్తులు, చిన్నారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జమ్ములు మురళీకృష్ణ, ఉపసర్పంచ్ పాగా రాంప్రసాద్ ఆధ్వర్యంలో, యువ నాయకుడు పాకలపాటి సత్యనారాయణ రాజు నాయకత్వంలో, కుప్పాల సౌజన్య సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నిమజ్జనానికి వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ, పానకం, చల్లని తాగునీటిని అందుబాటులో ఉంచి సేవలందించారు.
ఈ కార్యక్రమంలో నిరంజన్, ఎం.ఎల్.ఎన్. రెడ్డి, చినిగిరి నరేష్, సత్తిబాబు, రవి, శ్రీను, నాగరాజు, ఈరన్న, నరసింహ, రామ్, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో భక్తులకు సేవలందించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పండుగలు, సంప్రదాయ కార్యక్రమాల సమయంలో ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. భక్తులకు అందించిన సేవలపై నిమజ్జనానికి వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పండుగ వేళ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.

## సొంత ఇంటి పథకం సాధనకై పట్టుదలతో పోరాటం చేస్తున్న సిఐటియు పై ఎందుకింత అక్కస్సు. మంద నరసింహారావు.

**కొత్తగూడెం అక్టోబర్ 19 మీ వార్త ఆర్ సి:**

గత నాలుగు సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకం అమలుకై ప్రణాళిక తయారు చేసి కోల్ బెల్టు ఎమ్మెల్యేలకు మెమోరాండం లు ఇవ్వటం అలాగే ఈశ్రీ స్కీము అమలు చేయటం వల్ల కంపెనీకి ఎలాంటి భారం పడకుండా, కార్మికులకు ప్రయోజనం ఎలా చేకూరుతుందో, సొంత ఇంటి కలను ఎలా నెరవేర్చగలమో సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. ఈరోజు కొత్తగూడెం సిఐటియు కార్యాలయంలో జరిగిన జరిగిన నరసింహారావు కార్మికులకు విశదీకరించారు . సింగరేణి ఎన్నికల ముందు అన్ని యూనియన్లు మరియు కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల హామీగా పెట్టుకోవడానికి తోడ్పడింది. అంతేకాకుండా తుమ్మల రాజారెడ్డి గారి ఆమరణ దీక్షతో ఈ యొక్క స్కీమును తీవ్ర స్థాయిలో తీసుకుపోవటం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు నిరంతరం ఆ పోరాటాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో మిగతా యూనియన్లు ఇది ఎలా సాధ్యమో అన్నా యూనియన్లూ కూడా మొక్కపోని దీక్షతో పనిచేయడంతో పాటు మా యూనియన్ ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి గోదావరిఖనిలో ఉన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ గారితో మాట్లాడి స్కీము పూర్తి వివరాలు తెలియజేయడం జరిగింది. దీని ఫలితంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేసిన తర్వాత ఈ స్కీంను అసెంబ్లీలో చర్చకు తీసుకురావడంతోపాటు కాంగ్రెస్ కోల్ బెల్టు ఎమ్మెల్యేలను మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితోనే ప్రెస్ మీట్ పెట్టి సిఐటియు చెప్పిన 1360 ఎకరాలు కంపెనీ కి సంబంధించిన భూమినీ ఉపముఖ్యమంత్రి 1250 ఎకరాలు ఉందని తేల్చడంతో పాటు నెహ్రూ గారి పేరు మీద ఈ స్కీమ్ అమలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్ణయం తీసుకున్నదని చెప్పారు. ఈ స్కీంకు సిఐటియు ఆధ్వర్యంలో బీజం పడిందని కార్మికులు అర్థం చేసుకుంటారని, అందుకు గోదావరిఖని ఎమ్మెల్యేకి సింగరేణి కాలర్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున అభినందిస్తూ




సన్మానం చేయడం జరిగింది. ఇది సహించని కొందరు ఊరు పేరు చెప్పకుండా టిఆర్ఎస్, టీబీజీకేస్ పేరుతో తుమ్మల రాజారెడ్డి మూడు కోట్లకు కాంగ్రెస్కు అమ్ముడుపోయాడని, భూములను అక్రమంగా సంపాదించాడని, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ ను తాకట్టు పెట్టాడని ఆరోపణలు చేస్తున్నారని దీనిని సిఐటియు ఖండిస్తుంది. ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటు వీరు ఏ ఫేస్బుక్ నుంచి తయారు చేశారు దీని వెనకాల ఉన్నది ఎవరో దీన్ని ఎవరు ఫార్వర్డ్ చేస్తున్నారు పూర్తి వివరాలు ఇప్పటికే పోలీస్ అధికారులకు కంప్లైంట్ ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ ఆరోపణలు చేసిన వారెవరో వారినిపై పరువు నష్ట ధావా వేయడంతోపాటు వారిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టడం జరుగుతుందని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారి అంతు చూసే వరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు వదిలిపెట్టదని కార్మికులకు తెలియజేస్తున్నాం. ఈ విషయాలన్నీ త్వరలో బయటపెడతాం. సిఐటియు చేసిన కృషికి ఆదరణ వస్తున్న నేపథ్యంలో అనేకమంది సిఐటియులో చేరుతున్నారు. దీనిని ఇతర సంఘాలు జీర్ణించుకోలేక, సహించలేక గోదావరిఖనిలో ఉన్న అంతర్గత విభేదాల వల్ల ఐ ఎన్ టి సి కి సంబంధించిన కొందరు కక్షగట్టి టిఆర్ఎస్, టీబీజీకేస్ పేరుతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం కడుక్కోవడానికి కొన్ని ప్రత్యర్థి సంఘాలు చేస్తున్న కుట్రలు తప్ప తిప్పికొట్టారు, ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ విమర్శలు చేసిన వారెవరో బహిరంగంగా వచ్చి సిఐటియూ కు క్షమాపణ చెప్పాలి లేదా వారు చేసిన ఆరోపణలు నిజమని నిరూ పెంచకపోతే వారిని సిఐటియు వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి పథకాన్ని ప్రకటనలకే పరిమితం కాకుండా మరో ఎన్నికల వాగ్దానంగా మిగలకుండా అమలు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ స్కీం అమలుఅయ్యే వరకు నిరంతరం సిఐటియు పోరాడుతూనే ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, ఎలగొండ రఘు, కూరపాటి సమ్మయ్య, లక్ష్మీనారాయణ, గడల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం.

- పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలి -- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

**దమ్మపేట అక్టోబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం రాబోయే ఉమ్మడి ఖమ్మం--నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని, గ్రాడ్యుయేట్ ఓటర్లను నేరుగా కలిసి పార్టీ విధానాలు, ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నివాస క్యాంపు కార్యాలయంలో ఈరోజు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన కార్యాచరణ, క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసే విధానం, ఓటర్లకు ఎన్నికల ప్రాధాన్యతను వివరించాల్సిన అవసరంపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు.క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలి .గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాధాన్యతతో కూడుకున్నవని, ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి, వారిని వ్యక్తిగతంగా కలిసి ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు నాయకులు కృషి చేయాలని తెలిపారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉంటూ ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అర్హులైన



గ్రాడ్యుయేట్ ఓటర్లకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.అన్ని విభాగాలు ఐక్యంగా పనిచేయాలి. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు, కిసాన్ సెల్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు.
పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని, ఎన్నికల సమయంలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రాడ్యుయేట్ ఓటర్లకు అందుబాటులో ఉంటూ వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని తెలిపారు.
ప్రజా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, గ్రాడ్యుయేట్ ఓటర్లకు సంబంధించిన అంశాలపై బాధ్యతాయుతంగా చర్చించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎన్నికల ప్రచారంలో వాస్తవ సమాచారానికే ప్రాధాన్యత ఇవ్వాలని, పార్టీ విధానాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కూడా పార్టీ కార్యక్రమాలు, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగిస్తూ ఎన్నికల ప్రచారాన్ని బలోపేతం చేయాలని తెలిపారు.
సమష్టి కృషితో ముందుకు సాగాలి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ శ్రేణుల ఐక్యత, సమన్వయం కీలకమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తన బాధ్యతను గుర్తించి పనిచేస్తే ఎన్నికల్లో పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాల అమలు ఆగదు.
- కూసుమంచి క్యాంప్ ఆఫీస్ వద్ద కూసుమంచి మండల రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన మంత్రి.

**ఖమ్మం, అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నవరాత్రులలో అమ్మవారిని నిష్ఠతో పూజించి, మనసులోని కోరికలన్నీ విజయదసరి రోజున అమ్మవారు తీర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. గతంలో ఎన్నికల సమయంలో బొమ్మలు చూపించి, సినిమాటిక్ గా ప్రకటనలు చేసి మోసం చేసిన ప్రభుత్వాలలా కాకుండా, అర్హులైన పేదవాడెవరూ నష్టపోకుండా ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనేదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాదులో లక్ష ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా, హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. గ్రామీణ, తండా ప్రాంతాల్లో కూడా విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 30 వేల నుంచి 2 లక్షల 40 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇంకా ఎంత ఖర్చయినా మూడో, నాలుగో విడతల్లో ఇళ్లు కట్టిస్తామని, అర్హులందరికీ అందజేస్తామని మంత్రి అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద ప్రజలందరికీ





ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందని మంత్రి అన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యుల నియోజకవర్గాల్లో కూడా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500 లు సన్నబియ్యానికి బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు భీమా అందిస్తున్నామని, మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, మరో 14,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో మరిన్ని ఇవ్వబోతున్నామని తెలిపారు. గత 33 నెలల్లోనే కేవలం మహిళా సంఘాలకు రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించామన్నారు. పేదవాడి కష్టం తెలిసిన మన ప్రభుత్వం, పేదవాడి ముఖంలో ఆనందం చూడటమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహశీల్దార్ సైదులు, హౌజింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను సామాజిక ఐక్యతకు వేదికలుగా ఉపయోగించాలి.

- తెలంగాణ నేలతో, ప్రకృతితో ముడిపడిన సంస్కృతి.

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.

**కారేపల్లి అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:** బతుకమ్మ అంటే పూల పండగ మాత్రమే కాదు అని తెలంగాణ ప్రజల జీవన వైవిధ్యానికి,మహిళల సామూహిక శక్తికి, ప్రకృతితో మనిషికున్న అనుబంధానికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఆదివారం రాత్రి టేకులగూడెంలో సర్పంచ్ గుమ్మడి సందీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వారు ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. నేటి కాలంలో బతుకమ్మ పండుగను కేవలం సాంప్రదాయ వేడుకగా కాకుండా ప్రకృతి పరిరక్షణ, మహిళల గౌరవం, తెలంగాణ జానపదం,భాషా, యాస ల సంస్కృతిక అంశాలతో జోడించి ఈ పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించని పూలు,సహజ పదార్థాలను ఉపయోగించి చెరువులు, కుంటలను కాలుష్యం నుంచి కాపాడాలని అన్నారు. జానపద పాటలు,పూల ఆరాధన, వ్యవసాయ జీవన నేపథ్యం మహిళల ఆత్మగౌరవం కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు బతుకమ్మ విశిష్టతను విస్తరించే విధంగా తెలంగాణ ప్రజల కృషి ఉండాలని తెలిపారు. అనంతరం గ్రామంలో బతుకమ్మను పేర్చిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కరరావు, వార్డు నెంబర్లు దోమల సీత, కోడం రమణ,మూడు లలిత,గుమ్మడి నరసింహ రావు,మూతి సుబ్బారావు, గొగ్గల కృష్ణ, గ్రామ ఉద్యోగస్తులు గుమ్మడి సమ్మయ్య,జోగ కవిత, పూనెం సక్కుబాయి, ఈసం పారిజాతం, గ్రామ పెద్దలు గుమ్మడి ఎర్రయ్య,కోడెం సీతారాములు,మూతి రామారావు,గొగ్గల రామారావు, బానోత్ మోహన్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## మాదారం చెరువుని శుభ్రం చేయించిన సర్పంచ్.

- శ్రమదానం చేసిన ఇందిరమ్మ డైరెక్టర్లు.

**కారేపల్లి అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**
సింగరేణి మండలం మాదారం పెద్ద చెరువు లో వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ అజ్మీర ఉమానరేష్ చేపట్టారు. మాదారం పెద్ద చెరువులో బతుకమ్మ లను నిమజ్జనం, గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగింది. ఈ సందర్భంగా చెరువులో పూలు, ఆకులు, కొమ్మలకు నిలయంగా మారాయి. ఈ వ్యర్థాలు కుళ్ళి విషం గా అవకాశం ఉందని, గ్రామస్థులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉండటంతో సర్పంచ్ ఉమానరేష్ చెరువులో వ్యర్థాలను తొలగించే పనిని చేపట్టారు. గ్రామపంచాయతి సిబ్బంది చెరువులోని వ్యర్థాలను తొలగించి ట్రాక్టరు ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. ఇందిరమ్మ డైరెక్టర్లు అజ్మీర్ నరేష్, బట్టు నరసయ్య, రమేష్, వెంకన్న, పద్మ లు చెరువు శుభ్రపరిచే పనులలో జీపీ వర్కర్స్ తో కలిసి శ్రమదానం చేసి గ్రామస్తుల ప్రసంశలు అందుకున్నారు.

## పింజరమడుగు లో నూతన బోరు మోటర్.

- సర్పంచ్ భాష, ఉప సర్పంచ్ నాగభూషణం.

**కామేపల్లి అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**



కామేపల్లి మండలం పింజర మడుగు గ్రామంలో నూతన బోరు మోటర్ ను ఏర్పాటు చేసి గ్రామస్తులకు నీటి సర ఫరా చేశారు. బోరు మోటర్ కాలిపోవడం దాని స్థానంలో నూతన బోరు మోటర్ ను కొనుగోలు చేసి అమర్చి నీటి సరఫరా చేయడం జరిగింద ని ఆ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ భాష, ఉపసర్పం చ్ వింజం నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి గోపిక తెలిపారు. 5 హెచ్ పి నూతన బోరు మోటర్ ఫిట్టింగ్ తో గ్రామస్తులకు నీటి సరఫరా కొనసాగింది. గ్రామస్తులందరికీ తాగునీ టిని సరఫరా చేసేందుకే స్థానిక ముత్యాలమ్మ గుడి వద్ద నూతన బోరు మోటర్ ను ఏర్పాటుచేసి నీటిని విడుదల చేయడం జరిగిం దని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

## కోట మైసమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే దంపతులు.

- చండీ హోమం చేసిన దంపతులు ఎమ్మెల్యే.

**కారేపల్లి అక్టోబర్ 19 మీ వార్త ప్రతినిధి:**





సింగరేణి కారేపల్లి మండలం ఉసిరికాయపల్లి కోట మైసమ్మ తల్లి ఆలయాన్ని సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్- లలిత దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు కోట మైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, ఆలయ ఈవో కే వెంకటయ్య ఆధ్వర్యంలో ఆలయ. మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో వేదపండితులు యలమంచలి ప్రసాద్ శర్మ నిర్వహిస్తున్న చండీ హోమంలో ఎమ్మెల్యే దాంపతులు పాల్గొని పూజలు చేశారు. రాష్ట్రంలో కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చండీ హోమంలో ఎంపీడీవో పద్మ, తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఉసిరికాయలపల్లి సర్పంచ్ దంపతులు వరలక్ష్మి రాజు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## దమ్మపేట గ్రామ ప్రజలకు సర్పంచ్ దంపతుల దసరా శుభాకాంక్షలు.



**దమ్మపేట అక్టోబర్ 19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి – – పగడాల రమాదేవి, రాంబాబు దమ్మపేట: విజయానికి, ధర్మానికి, సత్యానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ దంపతులు పగడాల రమాదేవి, రాంబాబు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.
దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతనోత్సాహాన్ని, సుఖసంతోషాలను నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి స్ఫూర్తితో ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, ఐకమత్యంతో మెలుగుతూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దమ్మపేట గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి చెందేలా ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు పేర్కొన్నారు.

## దమ్మపేట మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్.



**దమ్మపేట అక్టోబర్19 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ మండల ప్రజలందరికీ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ పర్వదినం ప్రజలందరిలో ఐక్యత, సోదరభావం, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని కోరుకున్నారు. దమ్మపేట మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సింగరేణి చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్ :** సింగరేణి చుట్టూ రాజకీయాలు వేడెక్కాయి. సింగరేణిని దెబ్బతీస్తున్నారంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య విమర్శల పర్వం కొనసాగుతోంది. సింగరేణిలో నెలకొన్న నష్టాలకు, ప్రస్తుత దుస్థితికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుండగా? ప్రభుత్వ వైఫల్యాలే సింగరేణి దుస్థితికి కారణమని కేటీఆర్ విమర్శిస్తున్నారు. సుమారు 3,000 కోట్ల రూపాయల బొగ్గు దిగుమతి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. అయితే సింగరేణి అంశంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవడం, విదేశీ బొగ్గును దిగుమతి చేసుకుంటూ ఉండడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కోసం గ్రేడ్-9 బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలనే ప్రతిపాదనపై సీబీఐ, ఈడీ లేదా ఐటీ విభాగాలతో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విదేశీ బొగ్గు దిగుమతుల వల్ల సుమారు 3,000 కోట్ల రూపాయల కుంభకోణం జరిగే అవకాశం ఉందని చెప్పారు. లాజిస్టిక్స్, ప్రొక్యూర్‌మెంట్ డెసిషన్స్‌లో భారీగా కమిషన్లు చేతులు మారుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

## సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచిం చారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ స్థానానికి పింగళి భిక్షం గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణలో జరగనున్న ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి బీజేపీ తన అభ్యర్థిని దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్‌ను బరిలోకి దించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఇటీవల పీఆర్‌టీయూ సీనియర్ నేతలు ఢిల్లీతో పాటు రాష్ట్రస్థాయిలోని బీజేపీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ సర్వీస్ నుంచి పదవీ విరమణ చేయనున్న భిక్షం గౌడ్, ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూకు ఉన్న బలమైన నెట్‌వర్క్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ స్థానంలో గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవాలని బీజేపీ భావిస్తోంది. భిక్షం గౌడ్‌తో పాటు మరికొందరి పేర్లను కూడా పార్టీ పరిశీలించినప్పటికీ, ఆయన వైపే అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మిగిలిన ఎమ్మెల్సీ స్థానాలకు కూడా అభ్యర్థులపై కసరత్తు చేస్తున్న బీజేపీ, త్వరలోనే అధికారికంగా పేర్లను ప్రకటించనుంది.

## ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహ రించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది. నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కరవు నివారణ చర్యలపై దృష్టి సారించి, ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.

## ఆర్టీసీలో గెలిచినా దక్కని గుర్తింపు.. సర్టిఫికెట్ కోసం జేఏసీ డిమాండ్

**హైదరాబాద్ :** టీజీఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన తమకు ధ్రువీకరణ పత్రం (విక్టరీ సర్టిఫికెట్) అందజేయడంలో కార్మిక శాఖ జాప్యం చేస్తోందని టీజీఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపించింది. ఎన్నికల్లో గెలుపొందిన తమకు వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ నేతలు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ)లతో కూడిన జేఏసీ కూటమి ఘన విజయం సాధించింది.

## బిజినెస్

### జియో ఐపీవోకు చరిత్రలోనే రికార్డు స్థాయి స్పందన.. యాంకర్ బుక్‌లో రూ.2.5 లక్షల కోట్ల బిడ్లు!

భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు! రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ (జేపీఎల్) పబ్లిక్ ఇష్యూకు అంతర్జాతీయ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన లభించింది. ఐపీఓకు ముందు నిర్వహించిన యాంకర్ బుక్‌లో సుమారు రూ. 2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు వచ్చినట్లు పలు నివేదికలు వెల్లడించాయి. భారత క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో ఒక ఐపీవో యాంకర్ బుక్‌కు ఈ స్థాయిలో డిమాండ్ రావడం ఇదే తొలిసారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మొత్తం రూ. 30,213 కోట్ల సమీకరణ లక్ష్యంలో భాగంగా యాంకర్ బుక్ ద్వారా రూ. 8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించేందుకు ఉంచగా.. వాటి కోసం వచ్చిన బిడ్లు అందుబాటులో ఉన్న మొత్తానికి 30 రెట్లకుపైగా ఉన్నట్లు సమాచారం. ఈ స్పందన జియో వ్యాపార వృద్ధిపై సంస్థాగత పెట్టుబడిదారులకు ఉన్న అంచనాలను ప్రతిబింబిస్తోందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. జియో యాంకర్ బుక్‌లో ప్రపంచంలోని ప్రముఖ పెట్టుబడి సంస్థలు పాల్గొన్నట్లు సమాచారం. బ్లాక్‌రాక్, క్యాపిటల్ గ్రూప్, ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, టీ. రో ప్రైస్, ష్రోడర్స్, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్వెస్కో, జానస్ హెండర్సన్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సావరిన్ వెల్త్ ఫండ్లలో సింగపూర్‌కు చెందిన జీఐసీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ), ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (క్యూఐఏ), నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంక్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కూడా ఆసక్తి చూపినట్లు సమాచారం. విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, పెన్షన్ ఫండ్ల నుంచి వచ్చిన బిడ్లే మొత్తం డిమాండ్‌లో అధిక భాగాన్ని ఆక్రమించినట




దేశీయ మ్యూచువల్ ఫండ్ల పోటీ

భారత్‌లోని టాప్-10 మ్యూచువల్ ఫండ్లలో దాదాపు అన్నీ జియో యాంకర్ బుక్‌లో పాల్గొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్, కోటక్ మ్యూచువల్ ఫండ్ వంటి సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. బీమా, పెన్షన్ రంగాల నుంచి ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్, ఎస్‌బీఐ పెన్షన్ ఫండ్స్, హెచ్‌డీఎఫ్‌సీ పెన్షన్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సంస్థలు కూడా పాల్గొన్నట్లు నివేదికలు వెల్లడించాయి.

యాంకర్ బుక్‌లో భారీ డిమాండ్ నేపథ్యంలో జియో యాజమాన్యం, ఐపీవో నిర్వహిస్తున్న బ్యాంకర్లపై షేర్ల కేటాయింపుల విషయంలో ఒత్తిడి పెరిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. పెద్ద విదేశీ లాంగ్-ఓన్లీ ఫండ్లు, సావరిన్ వెల్త్ ఫండ్లు, దేశీయ మ్యూచువల్ ఫండ్లలో కొన్ని ఒక్కొక్కటి 750 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. ప్రముఖ సంస్థలకు ఒక్కొక్కటికి సుమారు రూ. 400 కోట్ల నుంచి రూ. 450 కోట్ల విలువైన షేర్లు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపినట్లు నివేదిక పేర్కొంది. మరోవైపు, చిన్న మొత్తాల్లో పాల్గొనే అనేక ఫండ్లకు రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్ల విలువైన షేర్లు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. యాంకర్ బుక్‌కు సంబంధించిన అధికారిక వివరాలను తర్వాత వెల్లడించనున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి.

**అక్టోబర్ 21న ప్రారంభం కానున్న ఐపీవో**

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవో అక్టోబర్ 21న ప్రారంభం కానుంది. అక్టోబర్ 23న ముగుస్తుంది. మొత్తం రూ. 30,213 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ. 1,065 నుంచి రూ. 1,119గా నిర్ణయించారు. జియోకు ఉన్న భారీ వినియోగదారుల సంఖ్య, టెలికాం రంగంలో ఆధిపత్యం, 4జీ నుంచి 5జీ సేవలకు మార్పు, బ్రాడ్‌బ్యాండ్, ఎంటర్‌ప్రైజ్, ఏఐ, డిజిటల్ సేవల్లో వృద్ధి అవకాశాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న అంశాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బేసిక్ పేనా.. అలవెన్సులా.. ఏది పెరిగితే ఆర్థిక భద్రత ఎక్కువ..?

ఎనిమిదో వేతన సంఘం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల పెంపు అంశంపై చర్చకు తెరతీసింది. సవరించిన వేతన స్కేళ్లు అలవెన్సుల పై స్పష్టత కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. 2025 నవంబర్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎనిమిదో వేతన కమిషన్‌కు.. వేతన సవరణలకు సంబంధించిన సిఫార్సులను సమర్పించడానికి 18 నెలల గడువు ఇచ్చారు. ఈ కమిషన్ ద్రవ్యోల్బణం, ఆర్థిక పరిస్థితులు, ఉద్యోగుల ఆర్థిక అవసరాలు వంటి అంశాలను పరిశీలించి, ఉద్యోగులు పెన్షనర్ల వేతన సవరణ స్కేలును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాల్సి ఉంది. విస్తృతంగా జరిగిన సంప్రదింపుల మధ్య ఉద్యోగుల ప్రతినిధి సంఘాలు మెరుగైన వేతనం, ఎక్కువ అలవెన్సులు, అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కోసం డిమాండ్లు లేవనెత్తాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అనేది కొత్త వేతన సంఘం కింద సవరించిన మూల వేతనాలను లెక్కించడానికి ఉపయోగించే ఒక సాధనం.

ఉదాహరణకు 2.0 ఫ్యాక్టర్ రూ. 18,000 మూల వేతనాన్ని రూ. 36,000కు పెంచుతుంది. 8వ వేతన సంఘం ముందు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లపై డిమాండ్లు 3.2 నుంచి 4 వరకు, కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువగా ఉన్నాయి.




**హై ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అంటే..**

ఒక ఉద్యోగి ప్రస్తుతం రూ. 18,000 బేసిక్ పే పొందుతున్నారని అనుకుందాం. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 3 గా తీసుకుందాం. అప్పుడు సవరించిన బేసిక్ పే రూ. 18,000 ఐ3 = రూ. 54,000. అంటే బేసిక్ పేలో పెరుగుదల రూ. 36,000 అవుతుంది.

అదేవిధంగా బేసిక్ పే రూ. 44,500 సందర్భంలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 3 అనుకుంటే సవరించిన బేసిక్ పే రూ. 44,500ఐ3 = రూ. 1,33,500. అంటే బేసిక్ పేలో పెరుగుదల: రూ. 1,33,500 - రూ. 44,500 = రూ. 89,000 అన్నమాట.

ఈ విషయం తెలియని ఉద్యోగి దృష్టిలో ప్రాథమిక వేతనం అనేది ఒక భాగం మాత్రమే. కానీ ఈ బేసిక్ పేతోపాటు కరువు భత్యం ఇంటి అద్దె భత్యం రవాణా భత్యం వంటి ఇతర అంశాలు కూడా ఉంటాయి. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కేవలం ప్రాథమిక వేతనానికి మాత్రమే వర్తిస్తుంది. అయితే ఇది మొత్తం వేతనంలో దాదాపు సగం వాటాను కలిగి ఉంటుంది.

ఇక అధిక బేసిక్ పే కావాలా.. ఎక్కువ అలవెన్సులు కావాలా..? అనే విషయానికి వస్తే.. 8వ వేతన సంఘం సిఫార్సుల మేరకు.. చాలామంది ఉద్యోగులు అధిక అలవెన్సులు కోరుతున్నారు. ఎక్కువ అలవెన్సులు ఉండటంవల్ల ఇంధన ధరల పెరుగుదల, ఇంటి అద్దె వంటి రోజువారీ ఖర్చులను నిర్వహించడం ఉద్యోగులకు సులభతరం అవుతుంది. పాత పన్ను విధానాన్ని అనుసరించే ఉద్యోగులకు ఈ భత్యాలు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడం ద్వారా పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి సాయపడతాయి.

దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని కోరుకునే ఉద్యోగులు అధిక బేసిక్ కే వల్ల కలిగే ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. దీనికి ప్రధాన కారణం.. పెన్షన్ అనేది బేసిక్ పే తో ముడిపడి ఉండటమే. కాబట్టి అధిక బేసిక్ పే పదవీ విరమణ తర్వాత మెరుగైన ఆర్థిక భద్రతను కల్పిస్తుంది. పీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కూడా ప్రాథమిక వేతనం ఆధారంగానే లెక్కించబడతాయి. ప్రాథమిక వేతనం ఎక్కువగా ఉంటే ఈ పథకాలలో జమయ్యే మొత్తం కూడా పెరుగుతుంది. అది దీర్ఘకాలిక భద్రతను చేకూరుస్తుంది.

ఉదాహరణకు

రూ. 18,000 బేసిక్ పేపై 12% చొప్పున పీఎఫ్‌కు జమచేస్తూ ఏటా 5% వేతన పెంపును పరిగణనలోకి తీసుకుంటే 30 ఏళ్ల తర్వాత ఒక ఉద్యోగి వద్ద రూ. 82.6 లక్షల నిధి సమకూరుతుంది. ఒకవేళ బేసిక్ పే రూ. 25,000 అయితే 8.25% (ప్రస్తుత) రాబడి రేటుతో 30 ఏళ్ల తర్వాత ఆ ఉద్యోగి వద్ద రూ. 1.21 కోట్ల నిధి సమకూరుతుంది. అంటే అధిక అలవెన్సులు తక్షణ ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తాయి. అధిక బేసిక్ పే దీర్ఘకాలిక పదవీ విరమణ ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. కాబట్టి ఉద్యోగులు తమ వేతన నిర్మాణంలోని ఈ అంశాలను, పన్ను ప్రభావాలను, పెన్షన్ నిబంధనలను పోల్చి చూసుకోవడం ద్వారా ఏది తమకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో అంచనా వేసుకోవచ్చు.

### భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు.. ఇన్వెస్టర్స్ సంపద రూ.4 లక్షల కోట్లు ఆవిరి..!

లదేశీయ స్టాక్ మార్కెట్‌లు ఇవాళ (సోమవారం) భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్ ర్యాలీ పెట్టుబడిదారుల కు కొంత ఉత్సాహాన్ని ఇచ్చినప్పటికీ.. ఆ సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. సోమవారం బ్యాంకింగ్ స్టాక్‌ల లో భారీ పతనం కనిపిస్తోంది. పెరుగుతున్న ముడి చమురు ధరలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి. దాంతో దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. నేటి ట్రేడింగ్‌లో మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,000 పాయింట్లు పడిపోగా ఎన్ఎస్ఈ నిఫ్టీ 295 పాయింట్లు క్షీణించింది. ఈ రెండు ప్రధాన సూచీల్లో తమ గత రెండు సెషన్ల లాభాల పరంపరకు బ్రేక్ పడింది. అయితే ఈ నష్టాలు లార్జ్-క్యాప్ స్టాక్‌లకే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా నష్టాలు మూటగట్టుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ శుక్రవారం ముగింపు నాటి రూ. 4,72,62,167 కోట్ల నుంచి సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయానికి రూ. 4,68,17,995 కోట్లకు పడిపోయింది. దాంతో పెట్టుబడిదారులు సుమారు రూ. 4 లక్షల కోట్లు నష్టపోయారు. ఈ భారీ అమ్మకాలకు అనేక కారణాలున్నాయి. ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల సూచీల నష్టాలు, విదేశీ పెట్టుబడిదారుల నిరంతర నిధుల తరలింపు, పెరిగిన ముడి చమురు ధరలు పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేశాయి. దాంతో అమ్మకాల ఒత్తిడి పెరిగి సూచీలు నష్టపోయాయి.

# రంజీల్లో పరుగుల సునామీ.. 400 కొట్టి చరిత్ర సృష్టించిన సుతార్

భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఓ అరుదైన ఘనత నమోదైంది. మిజోరం బ్యాటర్ చిన్మయ్ సుతార్ క్వాడ్రపుల్ సెంచరీ (400 పరుగులు) సాధించి చరిత్ర సృష్టించాడు. సోమవారం నాగాలాండ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్‌లో ఈ యువ ఆటగాడు అజేయంగా 400 పరుగులు చేసి ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారత బ్యాటర్‌గా చిన్మయ్ నిలిచాడు.

సోవిమాలోని నాగాలాండ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో చిన్మయ్ సుతార్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తన కెరీర్‌లో కేవలం రెండో ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడుతున్న అతను, ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో రంజీ ట్రోఫీ చరిత్రలోనే రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు. గతంలో పృథ్వీ షా చేసిన 379 పరుగుల రికార్డును సుతార్ అధిగమించాడు. ఈ జాబితాలో 1948-49 సీజన్‌లో మహారాష్ట్ర తరఫున నింబాల్కర్ చేసిన 443లి పరుగుల స్కోరు మాత్రమే చిన్మయ్ కంటే ముందుంది.

టీ విరామ సమయానికి 392 పరుగులతో క్రీజులో ఉన్న సుతార్, ఆ తర్వాత 155వ ఓవర్‌లో 400 పరుగుల మార్కును అందుకున్నాడు. మొత్తం 517 బంతులు ఎదుర్కొని 46 ఫోర్లు, 7 సిక్సర్లతో ఈ భారీ స్కోరు సాధించాడు. సుతార్ 400 పరుగులు పూర్తి చేయగానే మిజోరం 581/9 పరుగుల వద్ద తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

ఈ మ్యాచ్‌లో ఓ దశలో మిజోరం 391 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ సమయంలో పదో నంబర్ బ్యాటర్ లాల్రెమ్పుయియా చక్చువాక్‌తో కలిసి చిన్మయ్ సుతార్ అద్భుత పోరాటం చేశాడు. వీరిద్దరూ ఆఖరి వికెట్‌కు అజేయంగా 190 పరుగులు జోడించి జట్టును పటిష్ఠ స్థితికి చేర్చారు. రంజీ చరిత్రలో పదో వికెట్‌కు ఇది మూడో అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ ఇన్నింగ్స్‌తో బ్రియన్ లారా (501 నాటౌట్), హనీఫ్ మహ్మద్ (499) డాన్ బ్రాడ్‌మన్ (452) వంటి దిగ్గజాల సరసన చిన్మయ్ సుతార్ చేరాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400కు పైగా పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా అతను నిలిచాడు. ముంబైకి చెందిన సుతార్, గతంలో ముంబై తరఫున విజయ్ హజారే ట్రోఫీలో ప్రాతినిధ్యం వహించాడు. ఈ సీజన్‌లో మిజోరం తరఫున ఆడేందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ (వీజూా) నుంచి నిరభ్యంతర పత్రం (చీూజ) పొందాడు. తన తొలి మ్యాచ్‌లోనే 35, 99 (రనౌట్) పరుగులతో సత్తా చాటాడు.




### తెలంగాణ రన్నరప్

హైదరాబాద్, ఆట ప్రతినిధి : బ్యాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 8వ జాతీయ బ్యాండీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు రన్నరప్ సాధించింది. సాకర్, ఐస్ స్కేటింగ్ విభాగాల్లో నిర్వహించే పలు పోటీలో తెలంగాణ యువ జట్టు 3 స్వర్ణాలు, ఒక రజతం సాధించి 18 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. 19 పాయింట్లతో హర్యానా (3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యం) అగ్రస్థానాన్ని దక్కించుకుంది.




## స్పోర్ట్స్

### బీసీసీఐ కీలక నిర్ణయం.. పురుషుల జట్టు చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పురుషుల జట్టు సెలక్షన్ కమిటీలో కీలక మార్పులు చేసింది. చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజాను నియమించగా, మాజీ క్రికెటర్ రమేశ్ పొవార్‌కు కమిటీలో చోటు కల్పించింది. అజిత్ అగార్కర్ ఈ పదవి నుంచి తప్పుకొన్న నేపథ్యంలో సెలక్షన్ కమిటీ కొత్త కూర్పును బీసీసీఐ ప్రకటించింది. బీసీసీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) రమేశ్ పొవార్ నియామకాన్ని ఏకగ్రీవంగా సిఫారసు చేసింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతో కూడిన సీఏసీ.. దరఖాస్తులను పరిశీలించి, బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టు మ్యాచ్‌ల్లో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని ప్రజ్ఞాన్ ఓజా సెలక్షన్ కమిటీకి అధ్యక్షత వహించనున్నాడు. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ కమిటీలో శివ్ సుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రాతో పాటు రమేశ్ పొవార్ సభ్యులుగా కొనసాగనున్నారు. రమేశ్ పొవార్ భారత జట్టు తరఫున రెండు టెస్టులు, 31 వన్డేలు ఆడాడు. ఆటగాడిగా కెరీర్ ముగిసిన తర్వాత కోచ్‌గా సేవలందించాడు. భారత మహిళల జట్టుకు ప్రధాన కోచ్‌గా పనిచేయడంతో పాటు ముంబై, గుజరాత్ జట్లకు కోచింగ్ బాధ్యతలు నిర్వహించాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ కోచ్‌గానూ పనిచేశాడు. పొవార్ కోచ్‌గా ఉన్న సమయంలో భారత మహిళల జట్టు ఆసియా కప్ టైటిల్ గెలుచుకోవడంతో పాటు కామన్వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించింది. మరోవైపు, చీఫ్ సెలెక్టర్‌గా పనిచేసిన అజిత్ అగార్కర్ సేవలను బీసీసీఐ ప్రశంసించింది. 2023 జులైలో బాధ్యతలు చేపట్టిన అగార్కర్ పదవీకాలంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియా కప్ టైటిళ్లు గెలిచిందని తెలిపింది. ఆసియా క్రీడల్లో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధించిన విజయాల్లోనూ ఆయన పదవీకాలం కీలకంగా నిలిచింది.

**పురుషుల జట్టు సెలక్షన్ కమిటీ సభ్యులు:**

**ప్రజ్ఞాన్ ఓజా - ఛైర్‌పర్సన్**
**శివ్ సుందర్ దాస్ - సభ్యుడు**
**ఆర్పీ సింగ్ - సభ్యుడు**
**అజయ్ రాత్రా - సభ్యుడు**
**రమేశ్ పొవార్ - సభ్యుడు**